


# కరపత్రం

SINCE 2014

సోమవారం జనవరి 27 2025 | సంపుటి :0 | సంచిక : 106 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## ఢిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

## శక్తిని చాటిన త్రివిధ దళాలు




దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగ త్రివిధ దళాలు, సాయుధ బలగాలు తమ శక్తిని ప్రదర్శించాయి.

## పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు..

## జెండా ఆవిష్కరించిన గవర్నర్

**తెలంగాణవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.**

హైదరాబాద్: తెలంగాణవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు.

2 లో



# ప్రజల ఆకాంక్షలు

## నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజా పాలనలో మరో ముందడుగు వేస్తూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.**




నారాయణపేట: తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో మరో ముందడుగు వేస్తూ ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభిస్తూ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉంది. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసింది.. దేశమంతట రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే"

### రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి

**పక్క రాష్ట్రానికి 5 ఇచ్చినప్పుడు మాకు కనీసం నాలుగైనా ఇవ్వాలి కదా?**



2 లో

## రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది



హైదరాబాద్: రాజ్యాంగ రూపకర్తలు ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించారని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ తెలిపారు. గణతంత్ర వేడుకల సందర్భంగా హైకోర్టు ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగాన్ని పక్కాగా పాటించడంతో పాటు రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని చెప్పారు. పెండింగ్ కేసులు న్యాయమూర్తులకు సవాల్ లాంటివని.. న్యాయవాదుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతేడాది జనవరిలో 2.31 లక్షల పెండింగ్ కేసులుంటే.. వాటిని 2.29 లక్షలకు తగ్గించినట్లు వివరించారు. "లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాం. హైకోర్టులో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశాం. 10 జిల్లా కోర్టుల్లో డిజిటలైజేషన్ చేశాం. ఇటీవల హైకోర్టు, జిల్లా, తాలూకా కోర్టుల్లో కక్షిదారుల సౌకర్యార్థం మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేశాం. హైకోర్టులో ఉచిత వైఫై ఏర్పాటు చేశాం. హైకోర్టు నూతన భవనానికి నిధులు కేటాయించారు. అధునాతన సౌకర్యాలతో ఈ భవనం ఉంటుంది. కీలక కేసుల వాదనలు, ప్రఖ్యాతిగాంచిన లాయర్లను యువ న్యాయవాదులు ఆదర్శంగా తీసుకోవాలి" అని హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ తెలిపారు.

## సినీ, రాజకీయ రంగాల్లో బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు: కిషన్‌రెడ్డి

- సినిమా, రాజకీయ రంగాల్లో బాలకృష్ణ తనదైన ముద్ర వేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.
- ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి బాలకృష్ణను కిషన్‌రెడ్డి అభినందించారు.



### ఆటోలను ఢీకొన్న లారీ..

## నలుగురి మృతి



వరంగల్ జిల్లాలోని మామునూరులో ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇనుప స్తంభాల

2 లో



## రామోజీ ఫిల్మ్‌సిటీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

హైదరాబాద్: రామోజీ ఫిల్మ్ సిటీ లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్‌సీ, ఈనాడు, ఈటీవీ, ఈటీవీ భారత్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

2 లో

# సంపాదకీయం

## సాయిరెడ్డి 'సన్యాసం' కథ!

'ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరూ..' అని ఒక కవిగారు ఎప్పుడో అన్నారు. రాజకీయాలలో ఇది మరీ ఎక్కువగా జరుగుతుంటుంది. వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి శనివారం నుంచి రాజకీయ సన్యాసం తీసుకుంటున్నానని ప్రకటించడం ఈ కోవలోకే వస్తుంది. గతంలో ఎక్స్ వేదికగా నికృష్టమైన పోస్టులు పెట్టిన ఆయనపై విమర్శలు వెల్లువెత్తడంతో ఇకపై హుందాగా ఉంటానని ప్రకటించి మాట తప్పారు. ఈ కారణంగా ఇప్పుడు కూడా 'రాజకీయ సన్యాసం' చేస్తున్నానన్న మాటకు కట్టుబడి ఉంటారో లేదో వేచి చూడాలి. పలు అవినీతి కేసులలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏ%-%1గా ఉండగా, విజయసాయిరెడ్డి ఏ%-%2గా ఉన్నారు. వీరిద్దరినీ విడదీసి చూడలేము. అవినీతి విషయంలో అవిభక్త కవలలుగా చేయకూడని పనులన్నీ చేశారు. అలాంటి విజయసాయిరెడ్డి హఠాత్తుగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా? అన్న అనుమానం సహజంగానే కలుగుతుంది. నిజానికి ఇది హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదు. ఏడు మాసాల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోయిన నాటి నుంచి ఆయన వైఖరిలో మార్పు వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా జగన్‌రెడ్డి ఆయనను దూరం పెట్టారు. దీంతో ఆయన పార్టీలో పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తూ వచ్చినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఎన్నికల్లో ఓడిపోవడంతో పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని ఒక దశలో భావించారు. అయితే జగన్‌రెడ్డి ఒత్తిడి తేవడంతో పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇంచార్జిగా మళ్లీ బాధ్యతలు చేపట్టారు. భవిష్యత్తులో తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోవడం లేదని కూడా విజయసాయిరెడ్డి ప్రకటించారు.

అయితే ఇది కూడా విధిలేని స్థితిలోనే ఆయన ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ తనను దగ్గరకు రానివ్వదు కనుక భారతీయ జనతా పార్టీలో చేరిపోవాలని కొన్ని రోజుల క్రితం ఆయన భావించారు. తనతో పాటు ఏడెనిమిది మంది రాజ్యసభ సభ్యులను తీసుకువస్తానని, పార్టీలో చేర్చుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి అర్జీ పెట్టుకున్నారు. అయితే ఈ విషయమై మరో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలసి మాట్లాడుకోవలసిందిగా అమిత్ షా ఆయనకు సూచించారు. దీంతో పీయూష్‌ను కలసిన విజయసాయి.. తనను బీజేపీలో చేర్చుకోవాలని కోరారు. అయితే కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఏర్పడటానికి కారణం అయిన తెలుగుదేశం పార్టీ ఆమోదం లేకుండా పార్టీలో చేర్చుకోలేమని పీయూష్ గోయల్.. విజయసాయికి తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి నిరభ్యంతర పత్రం పొందడం కోసం విజయసాయి చేయని ప్రయత్నం లేదు. పార్టీ ముఖ్యులను కలసి తన మనసులోని మాటను చెప్పుకొన్నారు. జగన్‌రెడ్డిపై పెండింగ్‌లో ఉన్న అవినీతి కేసులలో అప్రూవర్‌గా మారితే భారతీయ జనతా పార్టీలో చేరడానికి తాము క్లియరెన్స్ ఇస్తామని తెలుగుదేశం ముఖ్యులు ఆయనకు స్పష్టంచేశారు. దీంతో ఆయన డైలమాలో పడ్డారు. ఒక దశలో ఆయన అప్రూవర్‌గా మారడానికి కూడా సిద్ధపడ్డారు. అయితే గొడ్డలి గుర్తుకు వచ్చి పీడకల రావడంతో మరుసటి రోజుకే ఆయన తన మనసు మార్చుకున్నారట. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజు ఏమి జరిగిందో అక్కడి సన్నివేశాల గురించి క్షుణ్నంగా తెలిసినప్పటికీ పార్టీ ఆదేశం మేరకు వివేకానందరెడ్డి గుండెపోటుతో మరణించారని తొలుత ప్రకటించింది విజయసాయిరెడ్డే కావడం గమనార్హం.

అవినీతి కేసులలో అప్రూవర్‌గా మారితే తనకు ముప్పు తప్పదని భావించిన విజయసాయి రెడ్డి.. మనసు మార్చుకున్నారని ఆయన సన్నిహితులు చెబుతారు. ఈ దశలోనే ఆయనను ఉత్తరాంధ్ర ఇంచార్జిగా జగన్‌రెడ్డి నియమించారు. ఇష్టంగానో అయిష్టంగానో ఆయన ఆ బాధ్యతలు చేపట్టారు. తర్వాత కూడా చంద్రబాబుపై తనకున్న ద్వేషాన్ని దాచుకోకుండా ఎక్స్ వేదికగా నోరు పారేసుకున్నారు. 2029 నాటికి చంద్రబాబు బతికుంటే అప్పుడు తాము అధికారంలోకి వచ్చి ఆయనను జైలుకు పంపుతామని విజయసాయిరెడ్డి నోరు పారేసుకున్నారు. పనిలో పనిగా నాపై కూడా చెత్త ఆరోపణలు చేస్తూ తన మనో వికారాలను బయట పెట్టుకున్నారు. బహిరంగ చర్చకు రావాలంటూ సవాలు విసిరి తోక ముడిచారు. చంద్రబాబును తిడుతూనే జనసేనాని పవన్ కల్యాణ్‌ను కీర్తించారు. కూటమిలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేశారు. విజయసాయిరెడ్డి మాటలకూ చేతలకూ పొంతన ఉండదు. అందువల్లే ఆయన మాటలను రాజకీయాల్లో ఎవరూ విశ్వసించరు. భారతీయ జనతా పార్టీలో చేరడానికి సిద్ధపడినా ఆ పార్టీ ముఖ్యులు ఆయనను సీరియస్‌గా తీసుకోలేదు. అయినా కనపడిన వారినందరినీ కలసి జగన్‌రెడ్డితో తాను ఇక ప్రయాణం చేయలేనని ఆయన వాపోతూ వచ్చారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి తనను తరచుగా అవమానిస్తూ వచ్చినా విజయసాయి సహిస్తూ వచ్చారట. వాస్తవానికి వైఎస్ రాజశేఖరరెడ్డితో విజయసాయికి పరిచయం ఏర్పడిన నాటి నుంచి ఆ కుటుంబానికి విధేయుడిగా ఆయన ఉండిపోయారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడిటర్‌గా తన తెలివితేటలను ఉపయోగించి క్విడ్ ప్రో కోకు తెర లేపారు. జగన్‌రెడ్డితో అనతికాలంలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మింపజేశారు. ఈ క్రమంలో అన్ని కంపెనీలనూ జగన్ పేరిట ఏర్పాటు చేస్తే షర్మిల పరిస్థితి ఏమిటి? అని రాజశేఖరరెడ్డి ఆయనను నిలదీశారు. తోడబుట్టిన వాళ్లు గిఫ్ట్ డీడ్‌లు చేసుకోవచ్చునని విజయసాయిరెడ్డి సర్దిచెప్పారు. సండూర్ పవర్ ఏర్పాటు నుంచి ఆ తర్వాత డజన్లకొద్దీ సూట్‌కేస్ కంపెనీల ఏర్పాటు వెనుక విజయసాయి ఉన్నారు. ఈ క్రమంలోనే ఒక చార్టెడ్ ఎకౌంటెంట్‌గా విజయసాయి అనైతికంగా వ్యవహరించినందున ఆయన సర్టిఫికెట్‌ను ఎందుకు రద్దు చేయకూడదు అంటూ చార్టెడ్ ఎకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా చెన్నై విభాగం ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనిపై కూడా ఆయన హైకోర్టులో స్టే పొందారు. అవమానాలను దిగమింగుకొని..వైఎస్ కుటుంబంపై తనకు ఉన్న విధేయత, అభిమానం వల్లనే ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా ఆ కుటుంబంతో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నానని విజయసాయిరెడ్డి తన సన్నిహితుల వద్ద చెబుతుంటారు. మన దేశంలో రాజకీయ అధికారాన్ని మించిన అధికారం లేదని విజయసాయిరెడ్డి అంటూ ఉంటారు. అలాంటిది ఉన్న ఎంపీ పదవిని కూడా ఆయన ఎందుకు వదులుకుంటున్నారు? అన్న ప్రశ్న తప్పకుండా వస్తుంది. ఈ నేపథ్యంలో జగన్‌రెడ్డితో ఆయనకు ఎదురైన చేదు అనుభవాల గురించి తెలుసుకోవాలి. రాజశేఖరరెడ్డి కుటుంబంతో ఉన్న ఆత్మీయ అనుబంధం కారణంగానే జగన్‌రెడ్డితో కలసి ప్రయాణించవలసి వస్తున్నదని ఆయన తరచుగా అంటూ ఉంటారట. తన మాయా సామ్రాజ్య నిర్మాణానికి కర్త కర్మ క్రియ వంటి విజయసాయి పట్ల జగన్‌రెడ్డి కనీసం ఉదారంగానైనా ఉండేవారు కాదట. మొదటిసారి రాజ్యసభ పదవి ఇవ్వజూపినప్పుడు ప్రతిపక్షంలో ఉన్నందున ఎమ్మెల్యేలకు తలా కోటి రూపాయలు ఇవ్వాలని జగన్‌రెడ్డి సూచించగా చెన్నైలో ఒక భవనాన్ని విజయసాయి విక్రయించి ఆ సొమ్ము పంచిపెట్టి ఎంపీ అయ్యారు. ఒక దశలో విజయసాయిరెడ్డి ఫ్రెంచి కట్ గడ్డంతో ఉండేవారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

"అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేశాం. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశాం. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచాం. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున ఇస్తున్నాం. ఇవాళ ఆదివారం కాబట్టి, రైతు భరోసా డబ్బులు జమకావు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయి. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చాం. ఈ పథకం కింద రూ.12వేలు ఇస్తున్నాం. గడిచిన పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదు. గ్రామాల్లో ఎవరికైనా రెండు పడకల గది ఇల్లు వచ్చిందా? పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. గతంలో ఏదైనా కావాలంటే, ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది"

"ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ చెప్పారు.. ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు సభకు రాని దుస్థితి. దీన్ని ఏమనాలి? ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే.. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించాను. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరులు ప్రజా సేవ చేస్తుంటే, ఏ పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు, అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబమంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు" అని రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: వీసీల నియామకం యూజీసీ ద్వారా చేపట్టే యత్నం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూజీసీ ద్వారా కేంద్రం పెత్తనం చేసే ప్రయత్నం మంచిది కాదన్నారు. వర్సిటీల స్వయం ప్రతిపత్తి హరించాలని కేంద్రం చూస్తోందని చెప్పారు.

"వర్సిటీలపై రాష్ట్ర హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుంది. కేంద్రం కుట్రలను ఎలాగైనా అడ్డుకోవాల్సిందే. ఇతర సీఎంలతో కలిసి యూజీసీ నిబంధనలపై పోరాడతాం. యూజీసీ కొత్త నిబంధనలు రాజ్యాంగంపై దాడి వంటివే. రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోంది. ఇలాంటి విధానాలతో రాజ్యాంగం మనుగడ సాగిస్తుందా? అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోనే అధికార విభజన ఉంది. కేంద్రం తక్షణమే యూజీసీ నిబంధనలు ఉపసంహరించుకోవాలి. కేంద్రం ఒక్కొక్కటిగా రాష్ట్రాల హక్కులు గుంజుకుంటే ఎలా? తీరు ఇలాగే ఉంటే.. రాష్ట్రాలు నామమాత్రం అవుతాయి.

పద్మ అవార్డుల విషయంలో తెలంగాణపై వివక్ష చూపింది. రాష్ట్రం సిఫార్సు చేసిన వారికి పురస్కారాలు ఇవ్వలేదు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లు సిఫార్సు చేశాం. ఏపీకి ఐదు అవార్డులు ఇచ్చారు.. మనకు నాలుగైనా ఇవ్వలేదు. ఈ వివక్షపై కేంద్రానికి లేఖ రాస్తా. మందకృష్ణకు పద్మశ్రీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రొఫెసర్ల వయోపరిమితి 65కు పెంచే ఆలోచన ఉంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## దిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు.. శక్తిని చాటిన త్రివిధ దళాలు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో శకటాలను రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్‌లో 9 కి.మీ మేర ఈ కవాతు కొనసాగుతోంది.

గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాష్ట్రపతితో కలిసి ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ , పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు.

300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్ఛా' గీతాన్ని వాయించారు. అనంతరం గగనతలం నుంచి హెలికాప్టర్‌లు పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు.

ఇండోనేసియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డు ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం కవాతులో పాల్గొంది. మరో 190 మంది సభ్యుల బ్యాండ్ బృందం మార్చ్ నిర్వహించింది.

లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది.



అనంతరం ట్యాంక్ T-90 (భీష్మ), BMP-2 శరత్‌తో పాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్‌తో సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు.

ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో దీన్ని తయారు చేశారు.


వివిధ ప్రాంతాల నుంచి ఐదు వేల మంది కళాకారులు 'జయతి జయ మహాభారతం' పాటకు 11 నిమిషాల పాటు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు.

మోటారు సైకిళ్లపై డేర్‌డెవిల్స్ చేసిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. బుల్లెట్ సెల్యూట్, ట్యాంక్ టాప్, డబుల్ జిమ్మీ, డెవిల్స్ డౌన్ వంటి అంశాలను ప్రదర్శించారు. 22 ఫైటర్ జెట్‌లు , 11 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, ఏడు హెలికాప్టర్‌లు వైమానిక ప్రదర్శన వీక్షకులను కట్టిపడేసింది. వీటిలో రఫెల్, సు-30, జాగ్వార్, సి-130,సి-295, సి-17, డోర్నియర్-228, ఏఎన్-31 విమానాలతో పాటు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు ఉన్నాయి.

## ఆటోలను ఢీకొన్న లారీ.. నలుగురి మృతి

మొదటిపేజీ తరువాయి

వరంగల్ జిల్లాలోని మామునూరులో ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇనుప స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి 2 ఆటోలను వెనుక నుంచి ఢీకొంది. అనంతరం రోడ్డుపై బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాద సమయంలో ఆటోలో ఏడుగురు ప్రయాణికులున్నట్లు గుర్తించారు. మృతుల్లో బాలుడు, మహిళ సహా నలుగురు ఉన్నారు. మృతులను మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ జిల్లా లలిత నగర్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

## సినీ, రాజకీయ రంగాల్లో బాలకృష్ణ తనదైన ముద్ర వేశారు: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: 15 ఏళ్లుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా వేలాది మందికి వైద్య సేవలందించారని కొనియాడారు. అనేక రంగాల్లో విశేష సేవలందించిన బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పద్మభూషణ్.. ఒక బిరుదుగా కంటే బాధ్యతగా భావిస్తున్నా.: బాలకృష్ణ

పద్మభూషణ్ అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బాలకృష్ణ అన్నారు."అనేక సందేశాత్మక సినిమాలు చేశాను. క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాది మందికి వైద్యం అందించాం. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. నా సేవల్ని గుర్తించి ఈ అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నా వెనుక ఎంతో మంది బలం, బలగం, అభిమానగణం ఉన్నారు. హిందూపురం ప్రజానీకానికి ధన్యవాదాలు. ఎన్టీఆర్ తనయుడిగా పుట్టడం నా అదృష్టం. ఎన్టీఆర్ నాకు తండ్రి మాత్రమే కాదు.. నా గురువు కూడా. ఈ అవార్డు నాలో మరింత స్ఫూర్తిని నింపుతుందని భావిస్తున్నా. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కిషన్ రెడ్డికి నా విన్నపం. ఇది నా ఒక్కడి కోరిక కాదు.. తెలుగు ప్రజల కోరిక. పద్మభూషణ్‌ను ఒక బిరుదుగా కంటే బాధ్యతగానే భావిస్తున్నా. ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా పనిచేస్తున్నాం. నా అభిమానులు కూడా నా నుంచి ఏమీ ఆశించరు. నేను చేసే సినిమాలు, మంచి పనులే వారు ఆశిస్తారు. చేస్తున్న మంచి పనులు మరింత కొనసాగించేలా ఈ అవార్డు ప్రోత్సాహకరంగా ఉంటుంది" అని బాలకృష్ణ అన్నారు.ు

## పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు.. జెండా ఆవిష్కరించిన గవర్నర్

మొదటిపేజీ తరువాయి





అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు.

"వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక. 25 లక్షల మందికిపైగా రైతుల రుణమాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం. సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానా కాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశాం. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయ్యింది. 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అందిస్తున్నాం. యువత సాధికారత కోసం యంగ్ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తోంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం" అని గవర్నర్ వెల్లడించారు.

# పోతాయిపల్లిలో పోసుడు బంద్

# ప్రజల స్వచ్ఛంద మందు నిషేదం

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

**కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామస్థులు స్వచ్ఛందంగా మద్యపాన నిషేదం విధించుకున్నారు.**




**వివరాల్లోకి వెళితే..**

తెలంగాణలో మందు తాగటమంటే.. అదేదో వ్యసనం కాదు.. అలవాటుపడిన సంప్రదాయం..” అని ఓ సినిమాలో హీరో డైలాగ్ చెప్తాడే కానీ.. నిజానికి చాలా ప్రాంతాల్లో మద్యానికి బానిసలై చాలా మంది తమ జీవితాలు నాశనం చేసుకుంటున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పండుగకో పబ్బానికో ఆనందంగా ఉన్నప్పుడో బాధ పలకరించినప్పుడు.. స్నేహితుడు కలిశాడనో.. ఇలా కొన్ని సందర్భాలున్నప్పుడు తాగితే ఓకే కానీ.. తాగేందుకే సందర్భాలు క్రియేట్ చేసుకుంటుంటారు కొందరు. మరికొందరికైతే.. సందర్భమూ అవసరం లేదు.. సోపతీ అక్కర్లేదు.. మందు తాగాలన్న యావ ఒక్కటే. అలాంటి వాళ్లు ఎంతో మంది.. తాగి తాగి వారి లివర్లను పాడు చేసుకోవటమే కాదు.. జీవితాలను కూడా రోడ్డున పడేస్తున్నారు. ఈ క్రమంలో.. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామస్థులు సంచలన నిర్ణయం తీసుకున్నారు.

పోతాయిపల్లి గ్రామస్థులు తమ గ్రామంలో మద్యనిషేధం విధిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో బెల్టుషాపులు ఎక్కువటం వల్ల యువకులు, రైతుకూలీలు మద్యానికి బానిసలై ఆర్థికంగా నష్టపోతున్నారని.. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్న విషయాలను పరిగణలోకి తీసుకుని.. మద్యనిషేధం విదిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ మద్యనిషేధ తీర్మానం.. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని తెలిపారు.

అయితే.. ఫిబ్రవరి ఒకటో తారీఖు నుంచి గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారికి రూ.60 వేల జరిమానా విధిస్తామని తీర్మానం చేశారు. అంతే కాదండోయ్.. మద్యం విక్రయిస్తున్న వారిని గుర్తించి గ్రామపెద్దలకు సమాచారమిచ్చిన వారికి.. రూ.10 వేల నజరానా కూడా అందించనున్నట్టు ప్రకటించారు. కేవలం తమ గ్రామంలో మద్యనిషేధమే కాదు.. సమీప గ్రామాలకు చెందిన వ్యక్తులు పోతాయిపల్లితో పాటు గ్రామ శివార్లలో మద్యం సేవించటాన్ని కూడా అంగీకరించమని తెలిపారు. అలా ఎవరైనా మద్యం సేవిస్తే వారికి కూడా రూ.5 వేల జరిమానా వేయాలని తీర్మానించారు.

తీర్మానం అయితే.. వినేందుకు బాగానే ఉంది కానీ.. అమలు ఎలా జరుగుతుందన్నది చూడాలి. ఇలా గతంలోనూ చాలా గ్రామాల్లో మద్యనిషేధ తీర్మానాలు చేసిన దాఖలాలు ఉన్నాయి. అయితే.. తీర్మానం చేసిన కొన్ని రోజులు చాలా సీరియస్‌గా తీసుకుని ఎవ్వరూ మద్యాన్ని ముట్టకుండా జాగ్రత్తగా ఉంటారు. కానీ.. కొద్దిరోజుల తర్వాత మందుబాబులు మెల్లిగా.. తమ పని తాము కానిచ్చేస్తుంటారు. ఊర్లో అమ్మకుండా అయితే జాగ్రత్తలు తీసుకుంటారు కానీ.. తాగకుండా ఎవరు మాత్రం ఎలా ఆపగలరు. గ్రామపెద్దలో, ఇంకెవరో ఎంత చెప్పినా, ఇంకెంత కట్టడి చేసినా.. మనలో ఆ మార్పు వచ్చే వరకు ఎలాంటి లాభం ఉండదు. పట్టి పట్టి పంగనామాలు పెడితే.. పక్కకుపోయి తుడిచేసుకున్నారన్న సామెతలా మారిపోతుంది.

– ప్రభాకర్ మారేటి,
కామారెడ్డి ప్రతినిధి సౌజన్యంతో

## మేడ్చల్ తహసీల్దార్ జాతీయ పతాకావిష్కరణ



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మండల తహసిల్దార్ శ్రీమతి శైలజ గారు తహసీల్ కార్యాలయ ఆవరణలో భారత జాతీయ పతాకం ఆవిష్కరించారు.భారత దేశం 1947 ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్రం పొందినా, 1952 వరకు బ్రిటన్ ప్రతినిధి వైశ్రాయి ఆధ్వర్యంలో ప్రధాని నెహ్రూ నేతృత్వంలో పాలన సాగిందని అన్నారు.1952 జనవరి 26వ తేదీన మన దేశం సర్వ సత్తాక గణతంత్ర దేశంగా రూపొందిందని అన్నారు.రాజ్యాంగ రచనా కమిటీ ఎంతో శ్రమించి ప్రపంచ పాలనా రీతులను అధ్యయనం చేసిందని, భారతీయ ఆత్మను అనుసరించి మన పెద్దలు ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం రూపొందించారని అన్నారు.రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగ ప్రతిని అప్పటి రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి అందించి పార్లమెంట్ కు సమర్పించారని,శతాబ్దాల పరాయి పాల నుండి విముక్తమయిన మన దేశం రూపొందించుకున్న పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం అని అన్నారు.మన రాజ్యాంగం వల్ల మన చట్టాలు రూపొందించబడ్డాయి అని అన్నారు.రాజ్యాంగం,చట్టాల పరిధిలో అందరం భాద్యతగా మెలగాలని శ్రీమతి శైలజ గారు అన్నారు.తన పరిధిలో ఈ చట్టాల రక్షణకు భాద్యతగా విధులు నిర్వహిస్తానని,ప్రజల హక్కుల రక్షణకు కృషి చేస్తానని అన్నారు.పుర ప్రముఖులు, తహసీల్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది.

## గ్రామ గ్రామాన రెపరెపలాడిన నువ్వన్న నేల జెండా...

– పండగ వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు....

**కరపత్రం శంకరపట్నం జనవరి 26**



గ్రామ గ్రామాన మువ్వన్నెల జెండాను ఎగరవేసి పండగ వాతావరణం లో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బత్తుల భాస్కర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ కొత్తపల్లి రవి, కేశవపట్నం మార్కెట్ యార్డులో హుజురాబాద్ వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి రజక, ప్రాథమిక వైద్యశాలలో వైద్య అధికారి గొట్టే శ్రావణ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల, మండల శాఖ అధ్యక్షులు నాయకులు బసవయ్య, గౌడ్ అనిల్, మహిపాల్, మోరే ప్రభాకర్, పాఠశాలల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కార్యాలయాల్లో సంబంధిత శాఖ అధికారులు, ఉద్యోగులు, గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో, కార్మికులు కర్షకులు ఆయా సంఘాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి గ్రామ గ్రామాన పండుగ వాతావరణం లో గణతంత్ర వేడుకలను ప్రజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి...

**– గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..**

**కరపత్రం శంకరపట్నం జనవరి 26**





మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వల్లనే ప్రజలు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు. రాజ్యాంగం లేకుండా భారతదేశం నిరంకుశ పాలనలో చిక్కుకునేది. ఓటు హక్కు రూపంలో ప్రజాస్వామ్య విలువలను మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించడంతో పాటు, చట్టసభల్లో ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించింది అని అన్నారు.భిన్నత్వంలో ఏకత్వం – మత సామరస్యానికి పునాది...

భారత రాజ్యాంగం మత సామరస్యానికి పునాది వేస్తూ, భారతదేశాన్ని సెక్యులర్ దేశంగా తీర్చిదిద్దిందని డాక్టర్ కవ్వంపల్లి అన్నారు. రాజ్యాంగం స్పష్టం చేయకపోయి ఉంటే, దేశ ఐక్యత విచ్ఛిన్నమై మత విద్వేషాలు, ఘర్షణలు మరింత పెరిగేవి. దళితులు, మహిళలు, వెనుకబడిన తరగతుల ప్రజలు శాశ్వతంగా దారిద్ర్యంలో చిక్కుకునే పరిస్థితి ఏర్పడేది. కానీ, రాజ్యాంగం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ల రూపంలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించిందన్నారు.అస్పృశ్యతను నిషేధించిన ఆర్టికల్ 17 గురించి ప్రస్తావిస్తూ, రాజ్యాంగం వల్లనే మనం సామాజిక సమానత్వాన్ని సుస్థిరం చేయగలిగాం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించడమే కాకుండా, వారి వారసత్వాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉంది” అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గణతంత్ర వేడుకలకు హాజరై దేశ సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతినబూనిన అందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, పోలు రమేశ్, రజనీ, చిందం కిష్టయ్య, బండి మల్లేశం, నేరెళ్ల జంపయ్య, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆషిక్ పాషా, దైవాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందకండి, అండగా ఉంటాం...ప్రణవ్.

కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జనవరి 26.

- **అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.**
- **ధర్మరాజుపల్లి,గంద్రపల్లి,బోగంపాడు,శ్రీరాముల పేట,దేశరాజ్ పల్లి గ్రామాల్లో అట్ట హసంగా పథకాల ప్రారంభం.**
- **వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.**
- **ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సిఎం రేవంత్,మంత్రివర్గానికి ప్రణవ్ కృతజ్ఞత.**



ప్రజల ఆకాంక్షలను,కళలను నెరవేర్చే నాలుగు పథకాలకు ఆదివారం అంకురార్పణ చేయడం శుభ సూచకమని,ఇంత వరకు చరిత్రలో ఏ రాజకీయ పార్టీ,ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ లాంటి పథకాలను ప్రారంభించిన దాఖలాలు లేవని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని ధర్మరాజుపల్లెలో నాలుగు పథకాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని దీనిపై ప్రజలకు ఎవరికి ఆందోళన అవసరం లేదని,అర్హులైన ప్రతి లబ్ధిదారినీకి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఒకే రోజు నాలుగు ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే విధంగా మార్చ్ 31 తారీఖు లోపు అన్ని గ్రామాల లబ్దిదారులకు పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఘనంగా జరిపించిన కలెక్టర్ గౌతమ్

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గౌతమ్
- పోలీసుల గౌరవ వందనం, స్వీకరించారు
- సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి

**కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి. జనవరి 26**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, అందరి సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్పేటలోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.డి సి పి కోటిరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కలెక్టరు తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలోముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ గౌతమ్ ప్రశంసాపత్రాలను అందచేశారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ డి సి పి కోటిరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్రెడ్డి, , జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా కలెక్టరేట్ ఏవోరామ్మోహన్ రావు పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 27 2025

## మాంసాహార దుకాణాలను పై మున్సిపల్ అధికారులు కొరడా



**గజ్వేల్ జనవరి 26,కరపత్రం**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని మాంసాహార దుకాణాలు,మాంసం అమ్మడం నిషేధం అని గజ్వేల్ మున్సిపల్ అధికారులు శనివారం నోటీస్ ఇవ్వడం జరిగినది. అయినప్పటికి, అట్టి నోటీసును ఉల్లంఘించి బండి మల్లమ్మ గల్లి యందు వ్యాపారి జమాల్ పుట్ శ్రీను మాసం అమ్మడం జరిగినది. అతనికి 12000/- జరిమానా విధించడం జరిగింది. అదేవిధముగా సంగాపూరు రోడ్ లోని కట్ కుక్ ఇట్ షాప్ యందు చికెన్ అమ్మడం జరిగినది. కానీ అట్టి యజమాని స్పందించకపోవడంతో అట్టి షాపును తాత్కాలికంగా మూసివేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ మరియు మున్సిపల్ జవాన్లు పాల్గొనడం జరిగినది.

## పాఠశాలలో విద్యార్థులతో పని చేయించారని ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు






**(కరపత్రం సంగారెడ్డి ఉమ్మడి బ్యూరో జనవరి26)**
కనీస విచారణ చేయకుండా మేమో ఇవ్వకుండా ఏకపక్షంగా ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం పట్ల ఉపాధ్యాయ లోకం మండిపడుతోంది పాఠశాలల స్థితి గతులపై అవగాహన ఉంటే ఇలాంటి చర్యలకు పాల్పడే వారు కాదని అభిప్రాయ పడుతున్నారు జాతీయ పండుగ నేపథ్యంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు శ్రమదానం చేసి పాఠశాల ఆవరణను శుభ్రం చేసుకోవడం క్షమించరాని నేరమా ఉపాధ్యాయుల సస్పెన్షన్ ను వెంటనే ఎత్తి వేయాలి. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు ఆత్మావలోకనం చేసుకోవాలి %పూఖీ% సంగారెడ్డి జిల్లా శాఖ జాతీయ పండుగలకు పాఠశాలలే కేంద్ర స్థానాలుగా ఉండడం జగమెరిగిన సత్యం. ఈ వేడుకలు చూడడానికి గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అనేక మంది వస్తుంటారు. పాఠశాల అవరణనను వీలైనంత శుభ్రంగా ఉంచి ఈ వేడుకలను విజయవంతం చేసుకోవాలని ఉపాధ్యాయులు తమ శక్తి మేరకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగా ఉపాధ్యాయులు కూడా తమ స్థాయిని తగ్గించుకుని శ్రమదానం చేస్తారు. ఉపాధ్యాయులతో పాటు కొంతమంది ఉత్సాహ వంతులైన విద్యార్థులు కూడా తమకు తోచిన సహాయం చేసి పాఠశాలలను సుందరంగా తీర్చి దిద్దుకుంటారు.సంగారెడ్డి APHB పాఠశాలలో జరిగింది కూడా అదే. మొన్నటివరకు కనీసం కాంపౌండ్ వాల్ కూడా లేని పాఠశాలకు అధికారుల చొరవతో మంచి కాంపౌండ్ వాల్ నిర్మాణం జరుగుతుంది. కాబట్టి ఆవరణలో అక్కడక్కడ కంకర రాళ్ళు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ మరియు అవసరమైన ముగ్గులు వేసుకోవడానికి ఆవరణలో ఉన్న కంకర రాళ్ళను ఏరి ఒక పాత ప్లేటులో మరియు రెండు కవర్లలో నింపారు. వాటిని గోడ దగ్గర పడేయడానికి కొందరు విద్యార్థులు ఉత్సాహంతో ముందుకొచ్చి ఆ పని చేశారు. అప్పటికే ఉపాధ్యాయులు పాఠశాల ప్రాంగణంలో పైపులు పట్టుకుని వాటరింగ్ చేస్తున్నారు. సరిగ్గా అదే సమయంలో ఒక బయటి వ్యక్తి వచ్చి ఉపాధ్యాయులు చేస్తున్న పనికి సంబంధించిన ఫోటోలు తీయకుండా విద్యార్థులు కంకరను పారబోస్తున్న ఫోటోలు తీసి వైరల్ చేశాడు. పక్కనే కంకర కుప్ప ఉండడంతో మొత్తం కంకరను విద్యార్థులే మోస్తున్నట్టు ప్రచారం చేసి ఆ ఉపాధ్యాయులు సస్పెండ్ కావడానికి కారణమయ్యాడు.జిల్లా కలెక్టర్ కూడా సరైన విచారణ చేపట్టకుండా కేవలం ఆ ఫోటోల ఆధారంగా హడావిడిగా కొందరు అధికారులను పంపి ఏకంగా ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం చాలా దారుణంగా అనిపిస్తుంది. ఆ ఉపాధ్యాయులకు ఒక షో కాజ్ నోటీసు ఇచ్చి ఆ నోటీసు కు వచ్చిన సమాధానాన్ని బట్టి వారు తప్పు చేశారా లేదా, ఎలాంటి పరిస్థితుల్లో అలా జరిగిందని పూర్తి స్థాయి విచారణ లేకుండా ఏకపక్షంగా కలెక్టర్ తన విచక్షణ అధికారాన్ని కూడా వాడకుండా కేవలం ఫోటోల ఆధారంగా తన అధికార దర్పంతో ఉపాధ్యాయులను సస్పెండ్ చేసి రిపబ్లిక్ డే రోజు ఉపాధ్యాయులకు ఒక బహుమతి ఇచ్చినట్టుగా సస్పెన్షన్ ఆర్డర్ అందించడం పట్ల ఉపాధ్యాయ లోకం తీవ్రంగా మండి పడుతోంది.ఉపాధ్యాయుల తప్పు లేకుండా చేసిన సస్పెన్షన్ ను వెంటనే ఎత్తి వేయాలని లేకుంటే కలెక్టర్ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతామని ఉపాధ్యాయులు అభిప్రాయ పడుతున్నారు.ఈ ముగ్గురు ఉపాధ్యాయుల సస్పెన్షన్ వెంటనే ఎత్తి వేయాలని సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఆ ఉపాధ్యాయులకు మద్దతుగా పోరాటానికి పిలుపు ఇస్తామని జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్, ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ ప్రకటించారు

## ఏసీపీ, ఆఫీసుల్లో,గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గజ్వేల్ జనవరి 26, కరపత్రం**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజ్ఞాపూర్ ఎసిపి ఆఫీసు 76 వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎసిపి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిరు ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ సైదా, అడిషనల్ సిఐ ముత్యం రాజు, రూరల్ సీఐ, మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ, మురళి పాల్గొన్నారు పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .ప్రతి ఒక్కరు తమ విధులను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తూ దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**(కరపత్రం సంగారెడ్డి ఉమ్మడి బ్యూరో జనవరి26)**
కండిషన్ వద్దు అర్హులందరికీ పథకాలు అందించాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి...వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడారు ఈరోజుకు 76 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అన్ని జాతులను ఏకృతం చేసి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజ్యాంగ ఉద్దేశం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ భేషరతులు లేకుండా ఇవ్వాలి.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి..పథకాలకు షరతులు పెట్టి ఎగనామం పెట్టే పరిస్థితి చేయకూడదు...నేటి నుంచి ప్రారంభమయ్య పథకాల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మందుల వరలక్ష్మి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మ్యాకం విఠల్, మోహన్ రెడ్డి, ఖాజా ఖాన్,అశ్విన్ , ప్రభూ గౌడ్ తదితరులు ఉన్నారు...

## గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గజ్వేల్ జనవరి 26, కరపత్రం**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీర ఎంపీపీలు జెడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు ఆప్షన్ మెంబర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గ అభినందన సభ కు హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు

**-బీఆర్ఎస్ పార్టీ పాలనలో గజ్వేల్ నియోజకవర్గం ఒక స్వర్ణయుగం -**
**-ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వన్నీ కడిగేసిన మాజీ మంత్రి హరీష్ రావు..-**
**-దేవుళ్ళ మీద ఓట్లు పెట్టి దేవున్ని మోసం చేస్తున్న రేవంత్ .**

**గజ్వేల్ జనవరి 26,కరపత్రం**


సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అధ్యక్షతన మున్సిపల్ పాలకవర్గానికి అభినందన సభ కార్యక్రమం నిర్వహించి మున్సిపల్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి సేవలు అభినందనీయమని ఐదు సంవత్సరాలు విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి వారి పాలకవర్గానికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు, కెసిఆర్, గజ్వేల్ ప్రజల ఆశీస్సులతో స్వర్ణ యుగంగా సుపరిపాలన అందించిన పాలకవర్గనికి అభినందనలు కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు ఒక్క రూపాయి రా లేదు కెసిఆర్ హయాంలో పట్టణ, పల్లె ప్రగతి కింద పట్టణ, పల్లెల అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు కేటాయించాం ఏ ఒక్క లబ్ధిదారుడి నుంచి కూడా



దరఖాస్తులు స్వీకరించకుండ అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ ది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులు దరఖాస్తులే తప్ప పథకాలు వచ్చింది లేదు తాము ఏ దరఖాస్తు లేకుండా 11 విడతల్లో 73వేల కోట్ల రైతుబంధు అందించిన గత కేసిఆర్ ది గ్రామసభలు లేకుండానే కెసిఆర్ హయాంలో సంక్షేమ పథకాలు అందించాం పేదల ఉసురు తీస్తున్న రేవంత్ సర్కార్,ఆసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు ఈ సీఎం ఈ రోజు అత్యంత పవిత్రమైనదినం రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు నాలుగు సంక్షేమ పథకాలు అందరికీ అమలు చేస్తామని చెప్పి నేడు కొందరికే చేస్తున్నారు దేవుడి మీద ప్రమాణాలు చేస్తూ మోసం చేస్తూ ప్రజలకు అబద్ధాలు చెబుతూ ముందుకు సాగుతున్నారు గణతంత్ర దినోత్సవం సాక్షిగా పథకాలు అమలు చేస్తామని మాట తప్పారు ఈ రాష్ట్రంలో 52 లక్షల మంది ఉపాధి కూలీలు ఉన్నారు కానీ 10 లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నారు కెసిఆర్ హయాంలో 6.47 లక్షల మంది కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు ఈ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడుస్తున్న ప్రజలను మాయ చేస్తూ మోసం చేస్తున్నారు అర్హులకు అందరికీ పథకాలు ఇస్తామని నేడు కొందరికి ఇస్తున్నారు చేతల ప్రభుత్వము కాదు షరతుల ప్రభుత్వం మహబూబ్ నగర్ లో సీఎం రైతు రుణమాఫీ కోసం ఇచ్చిన చెక్కు దమ్మి చెక్కు ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కు చెల్లకపోతే సీఎంగా మీకు అర్హత లేదు కురుమూర్తి దేవాలయంకు తడిబట్ట లో పొద్దాం రండి సీఎంకు హరీష్ రావు సవాల్ మహబూబ్నగర్ జిల్లాలో నీళ్ల మంత్రిగా 4000 కోట్లతో ప్రాజెక్టులను నిర్మించాం 6.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన మాట వాస్తవం కాదా మీ కురుమూర్తి దేవాలయంలో ప్రమాణం చేద్దాం రండి కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగిపోయింది ఒక్క పిల్లరే ఎల్ అండ్ టి సంస్థ ఆ పిల్లర్ను సరి చేయవచ్చని చెప్పింది కెసిఆర్ హయాంలో 69 లక్షల మందికి రైతుబంధు ఇస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి 70 లక్షల మందికి ఇస్తున్నారు గతంలో తగ్గిస్తామన్న సీఎం ఇప్పుడు ఎందుకు పెంచారూ రాష్ట్రంలో 400 రోజుల కాంగ్రెస్ పాలనలో 400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి,దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ, మజి ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎరోల్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, మున్సిపల్ పాలక మండలి సభ్యులు,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, నాయకులు పన్యాల భూపతిరెడ్డి, కొట్టాల యాదగిరి, పట్టణ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సీనియర్ నాయకులు,వార్డ్ అధ్యక్షులు, మహిళలు,కార్యకర్తలు, ఫ్రెండ్స్ ఫర్ యు మిత్ర బృందం, రిటైర్డ్ ఎంప్లాయిలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో ఘనంగా 76వ ఘనతంత్ర ధీనోస్తవ వేడుకలు:

**(కరపత్రం సంగారెడ్డి జిల్లా ఉమ్మడి బ్యూరో జనవరి26)**



గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సంఘం ఆవరణలో ఘనతంత్ర ధీనొస్తవ వేడుకలు కొల్లూరులో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ లక్ష్మీ రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, పార్టీ పెద్దలు నందు పాటిల్, యూత్ కాంగ్రెస్ ఝురాసంగం మండల ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్ ,సామాజికవేత్త దంరాజ్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ చింతలగట్టు సుబాకర్, అంగన్‌వాడీ మేడం సంగమణి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అక్షర మేడం, వి ఓ నాయకురాలు చింతలగట్టు రేష్మ, అంగన్‌వాడీ సిబ్బంది చింతలగట్టు శకుంతల మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు, చింతలగట్టు ఉదయకుమార్,తెనుగు కాశీ,మాజీ ఉపసర్పంచ్ కుమారుడు టి యాదుల్,24 న్యూస్ రిపోర్టర్ దిగంబర్,గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, పట్లోళ్ల వీరన్న పాటిల్,శేరి సంగమేష్,బేగరి అంజయ్య, భషప్ప, ముజీబ్,పాపయ్య, మాణయ్య, సూరయ్య,మగలరి బాలయ్య, చింతలగట్టు మాణయ్య చింతలగట్టు సంజీవులు,యువకులు చింతలగట్టు ప్రకాష్,వసంత్,హరి,జగన్,సంగమేష్,టి రమేష్,షబ్బీర్ అలీ,టి శ్రీకాంత్,దేవదాస్, నర్సింలు, బేగరి సంగయ్య,ఎం సంగయ్య,మల్లేశం మరియు గ్రామ పెద్దలు,యువకులు మహిళలు,పాఠశాల విద్యార్థులు పాల్గొని త్రివర్ణ పథాక జెండా ఎగురవేశారు...

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి

**గజ్వేల్ జనవరి,26,కరపత్రం**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా గజ్వేల్ కోర్టు ఆవరణలో, జడ్జి, ప్రియాంక,జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశమంతటా ఆనందంగా జరుపు కుంటున్న గణతంత్ర దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు.

